క్లుప్తంగా

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గంట నాగయ్య



దురాజ్‌పల్లి : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సూర్యాపేట జిల్లాకు చెందిన గంట నాగయ్య ఎన్నికయ్యారు. ఈ నెల 25 నుంచి 27 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్ర తొమ్మిదవ మహాసభల్లో ఈ ఎన్నిక జరిపినట్లు తెలిపారు.

'శ్లోక' పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్లోక స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈఓ కార్యాలయంలో ఏడీ శైలజకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడారు. మార్చి 15 నుంచి ఒక్క పూట బడి నిర్వహించాల్సి ఉండగా అమలు చేయడంలేదని ఆరోపించారు. ఐఐటీ, అదనపు క్లాసుల పేరుతో విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యా వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భూక్య రాంజీ, నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ రమణారెడ్డి

తిరుమలగిరి : పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పరీక్ష కేంద్రాల సీఎస్‌లు, డీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మండల పంచాయతీ అధికారి మారయ్య, సీహెచ్‌ఓ బిచ్చునాయక్ పాల్గొన్నారు.


మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నూతనకల్ : మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తాళ్ల సింగారం, లింగంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, సర్పంచ్ చూడి లింగారెడ్డి, పన్నాల సైదిరెడ్డి, దామోదర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న మారినేని సుధీర్‌రావు

చివ్వెంల : రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. నూతన కార్యవర్గం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తయిందని, ఈ కాలంలో రైతులకు రూ.15 కోట్ల రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నష్టాల్లో ఉన్న సొసైటీని లాభాల బాటలోకి తీసుకువచ్చామని తెలిపారు. వాహనాల కొనుగోలు, దుకాణాల ఏర్పాటు, విదేశాల్లో చదువు కోసం వెళ్లే వారికి రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జూలకంటి శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : వర్ధమానుకోట గ్రామానికి చెందిన కోరెపు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడు కోరెపు వెంకటేష్‌తో చదువుకున్న 2001–2002 టెన్త్ బ్యాచ్ మిత్రులు మంగళవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.2,08,116లు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్మకంటి సోమయ్య, నర్సింగ అంజయ్య, సిద్ధం రవి, మెడోజు నరసింహచారి, నర్సింగ రవి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం

- పలు పాఠశాలల్లో ప్రారంభం కాని మన ఊరు మనబడి పనులు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఆత్మకూరులోని ఉన్నత పాఠశాలలో వినియోగంలో లేని మరుగుదొడ్లు



ఆత్మకూరులోని ఉన్నత పాఠశాలలో ధ్వంసమైన కరెంటు స్విచ్ బోర్డు

ఆత్మకూర్ (ఎస్) : పాఠశాలల్లో భవనాల మరమ్మతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్ల సమస్య, మంచినీటి సమస్యలు పరిష్కారం, లైబ్రరీ, బ్లాక్ బోర్డుల ఏర్పాటు, డిజిటల్ క్లాస్‌లు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా ఆత్మకూరు మండల వ్యాప్తంగా 20 పాఠశాలలను గుర్తించి ఆయా పాఠశాలల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చేసేందుకు నిధులు కేటాయించింది. కానీ మండలంలో అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపు లేకపోవడంతో పనులు నేటికీ ప్రారంభం కాలేదు. దీంతో ఆయా పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోక, కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

20 పాఠశాలలు ఎంపిక..

ఆత్మకూరు మండల వ్యాప్తంగా 58 ప్రభుత్వ పాఠశాలలకు గాను 40 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మన ఊరు–మన బడి కింద తొలి విడతలో 20 పాఠశాలలు(13 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 5 ఉన్నత పాఠశాలలు) ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో అభివృద్ధికి గాను 34 కోట్ల45 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారు. ఆ నిధులతో కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభమై 50 శాతం పూర్తి కాగా మరికొన్ని పాఠశాలల్లో నేటికీ పనులను ప్రారంభించలేదు. దీంతో ఆయా పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.

పనులు ప్రారంభం కాని పాఠశాలలు..

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కోటపహాడ్ ఉన్నత పాఠశాల, ఏనుబాముల ఉన్నత పాఠశాల, ముక్కుడుదేవులపల్లి, పాతర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలల్లో పనులు నేటికీ ప్రారంభం కాలేదు. ఇస్తాళపురం ఉన్నత పాఠశాల, కోటపహాడ్ ఉన్నత పాఠశాలల్లో ఇటీవలే పనులను ప్రారంభించారు. కానీ ఆ తర్వాత పనులు జరుగలేదు. మండల పరధిలోని అన్ని పాఠశాలల్లో మన ఊరు–మన బడిలో భాగంగా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

> **పనులు త్వరగా పూర్తిచేయాలి**
>
> 
>
> మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. పనులు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరితే విద్యార్థులకు మెరుగైన వసతులు అందుతాయి.
>
> – సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు

బీఆర్‌ఎస్ పాలనను అంతమొందించాలి



పాదయాత్ర చేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : ప్రజల కష్టసుఖాలను తెలుసుకోని బీఆర్‌ఎస్ పాలనను అంతమొందించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం చినగారకుంట తండా, పెదగారకుంట తండా, యల్లప్పకుంట తండా, సీతమ్మ తండా, జల్మాలకుంట తండా, న్యూబంజారాహిల్స్ తండాల్లో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తెలిపారు. అనంతరం యల్లప్పకుంట తండాలో మాజీ ఉప సర్పంచ్ బాబు, శారద సైదులు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, కామళ్ల లింగయ్య, దాసరి మట్టయ్య, స్వామి నాయుడు, నామా ప్రవీణ్, వల్దాసు దేవేందర్, ఫరూక్, సంజయ్, ధర్మానాయక్, శ్రీను, భీమా, కమలమ్మ, సక్రి, బలరాం, గోవింద్, జగన్, సైదులు, హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల ప్రారంభం



అర్వపల్లి : లోయపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



తిరుమలగిరి : వెలిశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. లోయపల్లిలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18ఏళ్లు పైబడి కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చిన పాక మణిరత్నం, సర్పంచ్ గాదరి శాంతమ్మ, మాజీ సర్పంచ్ వల్లపు గంగయ్య, సీహెచ్‌ఓ చరణ్, కార్యదర్శి భద్రమ్మ, గాదరి వెంకన్న, ఉపసర్పంచ్ వీరస్వామి, ఏఎన్‌ఎంలు సరస్వతి, విజయశాంతి, ఆప్తమాలజిస్ట్ ఎ. వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. మంగళవారం వెలిశాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ దూపటి అంజలితో కలిసి ప్రారంభించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, వైద్యాధికారిని సమతారాణి, స్వరూపకుమారి, లలిత, పంచాయతీ కార్యదర్శి భీమ్‌జా, వెంకటమ్మ, రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ అసమర్థ పాలనపై పోరాడుతాం



సూర్యాపేటలో ఆయుష్మాన్ భారత్ నమోదును ప్రారంభిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలపై ప్రజల్లో ఉండి పోరాడుతామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 3, 4, 47, 27, 6, 44, 26వ వార్డుల్లో ఆయుష్మాన్ భారత్ క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంపులను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కంటే మంత్రి జగదీశ్‌రెడ్డిపైనే తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. మంత్రి తనపై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ఆత్మీయ సమావేశాలు, కుల సంఘాల మీటింగ్‌లు, అసోసియేషన్‌ల సమావేశాలు నిర్వహించబోతున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీ వైపు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, పట్టణ అధ్యక్షుడు అబీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, కౌన్సిలర్ కట్కూరి కార్తీక్ రెడ్డి, జిల్లా నాయకులు తుక్కాని మన్మథరెడ్డి, పలస మల్సూర్‌గౌడ్, పోలగాని ధనుంజయ్ గౌడ్, మీరు అక్బర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, పట్టణ నాయకులు గుడిసె వెంకన్న, బూర లక్ష్మణ్, మూడవత్ నాగమణి, గద్దల శిరీష, రాములు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం నాగారంబంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచిత ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొలకపురి చిరంజీవి, దేశగాని నర్సయ్య, మెడబోయిన యాదగిరి, మహేందర్, అనంతుల సోమేష్, మంగదుడ్ల రమేష్, వంగూరి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామాయణ పారాయణం



శ్రీరామాయణ పారాయణం చేస్తున్న భక్తులు

భానుపురి : జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంపూర్ణ శ్రీరామాయణ పారాయణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం చేపట్టారు. రామాయణంలోని యుద్ధకాండ పారాయణం పూర్తి చేసి 30వ తేదీ గురువారం శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 31వ తేదీ శుక్రవారం పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కృష్ణయ్య, రవీందర్, మాధవరావు, నాగేశ్వరరావు, సుభాషిని, మంజుల, అరుణమ్మ, జ్ఞానకుమారి, ఉమారాణి, వాసవి, శోభారాణి, శ్యామల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

12న ప్రత్యేక ప్రార్థన దినం

అర్వపల్లి : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో వచ్చే నెల 12న జరిగే ప్రత్యేక ప్రార్థన దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సీసీటీ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ కోరారు. ఈమేరకు కోమటిపల్లిలోని పరిశుద్ధ ప్రార్థనమందిరంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం, బంగారు తెలంగాణల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థన దినాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి క్రిస్టియన్ ఎంఎల్‌సీ డి.రాజేశ్వర్‌రావ్‌తోపాటు పలువురు హాజరవుతారని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి క్రైస్తవులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ తీగల డేవిడ్‌రాజు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు దానియేలు, సలహాదారులు హనోక్, చైర్మన్ స్టీఫెన్, సామ్యూల్, సుధీర్, జయరాజు, దానియేలు, దేవసహాయం, బోయాజ్, హోసన్నా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



చివ్వెంల : విద్యార్థులకు పరీక్ష సామగ్రి కిట్లు పంపిణీ చేస్తున్న మీలా మహదేవ్



తుంగతుర్తి : రావులపల్లిలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న అన్నెపర్తి జ్ఞానసుందర్

చివ్వెంల : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని సుధాకర్ పీవీసీ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు. మంగళవారం కుడకుడ జెడ్పీహెచ్‌ఎస్‌లో అక్షర ఫౌండేషన్, సుధాకర్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సూర్యాపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, హెచ్‌ఎం రమణ, ఫౌండేషన్ ప్రధా న కార్యదర్శి పాల్వాయి వెంకన్న, బత్తుల దామోదర్‌రెడ్డి, రుద్రంగి రాము, సొల్లేటి ఉపేంద్రచారి, ప్రతాప్, ప్రమీల, మూర్తి పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి, గొట్టిపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్. ఉమర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : జ్ఞానం ఎవరి సొత్తు కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞాన్‌సుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కుక్కడం, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండ్ల కొమరయ్య, ఎంపీటీసీ ముక్కాల అవిలమల్లు, మద్దెల భిక్షపతి, మద్దెల నరేష్, మల్లం సతీష్, నవీన్, హెచ్‌ఎం నాగేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

న్యాయవాది పూల్‌సింగ్‌కు అభినందన

అర్వపల్లి : తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రామన్నగూడేనికి చెందిన న్యాయవాది రమావత్ పూల్‌సింగ్ ఎన్నిక కావడం పట్ల అతడిని మంగళవారం అర్వపల్లిలోని రచనారెడ్డి అసోసియేట్స్ ఆఫీసులో పలువురు అభినందించారు. అభినందించిన వారిలో అఖిల భారత గిరిజన సమాఖ్య అధ్యక్షుడు వెంకన్ననాయక్, సర్పంచ్ పీరమ్మ, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, సామాజిక కార్యకర్త, హోప్ స్వచ్ఛంద సేవాసమితి మండల కోఆర్డినేటర్ దడిపల్లి వెంకట్ ఉన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అన్నపూర్ణ

సూర్యాపేట : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డు ముత్యాలమ్మ గుడి సమీపంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మెప్మా పీడీ రమేష్ నాయక్, జానకి రాములు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్వీ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటేషులు మాట్లాడారు. విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పిరమిడ్ గ్రూప్ హౌసింగ్ లోన్స్, వరుణ్‌మోటార్స్, ఆటో మొబైల్స్, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్, పెట్బారో ఫార్మా టెలీ ఫెర్ఫార్మెన్స్ కంపెనీల ప్రతిధులు పాల్గొని ఎంపికలు నిర్వహించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు.

ఉత్సవాలను జయప్రదం చేయాలి

సూర్యాపేట : విద్యానగర్‌లో ఈ నెల 30న నిర్వహించే శ్రీ రామనవమి ఉత్సవాలను జయప్రదం చేయాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ అన్నారు. మంగళవారం కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ నివాసం నుంచి లక్ష్మణ సమేత శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను వేద పండితుల ఆశీర్వచనాలతో, శాస్త్రోక్తంగా ఊరేగింపుగా కల్యాణ మండపం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం వేద పండితులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గండూరికృపాకర్, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ చిలుముల శ్రీనివాస రెడ్డి, నూకల వెంకట రెడ్డి, గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలో పెద్దల హస్తం

భానుపురి : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందన్న అనుమానాలు ఉన్నాయని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, నిబద్ధత కలిగిన నాయకులు బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, యువజన సమితి జిల్లా నాయకుడు యాకుబ్ రెడ్డి, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ సతీష్, మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అధికంగా పోషకాలు



నాగారంలో పోషణ్ పక్వాడ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తిరుమలగిరి : జలాల్‌పురంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని

నాగారం : చిరు ధాన్యాల్లో అధికంగా పోషకాలు ఉంటాయని సూర్యాపేట ఆర్డీఓ రాజేంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఐసీడీఎస్, మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్‌పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు డ్రైఫ్రూట్స్, పల్లిపట్టీలు, చిరుధాన్యాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీపీ కూరం మణివెంకన్న, ఎంపీడీఓ ధార శ్రీనివాస్, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, ఏపీఎం ఆనంద్, వైద్యాధికారి నగేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, హెచ్‌ఎం పి.వెంకన్న, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

తిరుమలగిరి : ప్రజలందరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. పోషణ్ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో, జలాల్‌పురంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, కమిషనర్ దండు శ్రీను, వైద్యాధికారి వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖైరూన్నీసా, ఆర్‌ఐ ప్రసన్న, కౌన్సిలర్లు నరేష్, ప్రియలత, సరిత, జలాల్‌పురంలో జెడ్పీటీసీ దూపటి అంజలి, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : చిరుధాన్యాల్లో ఎక్కువగా పోషక విలువలు ఉంటాయని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అర్వపల్లిలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం ఐకేపీ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు చిరుధాన్యాలు, పౌష్టికాహారం ప్రదర్శించారు. పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. యాదగిరిరెడ్డి, డాక్టర్ మణిదీప్, ఎంఈఓ బాలునాయక్, ఏపీఎం మల్లేష్, ఏపీఓ ఉపేందర్, సీసీ సుధాకర్, సూపర్‌వైజర్ అనిత, సంఘబంధం అధ్యక్షురాలు గాదరి జయమ్మ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

నూతనకల్ : పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిరు ధాన్యాలు, ఆకు కూరలతో వివిధ పోషకాహారాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం కర్ణాకర్, మండల వ్యవసాయ అధికారి మురళి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : చిరు ధాన్యాల్లో అధికంగా పోషకాలు ఉంటాయని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐడీసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం చిరుధాన్యాలు, ఆకు కూరలతో పోషక ఆహారాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, డీపీఎం రాజుభాయ్, ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఏపీఎం అజయ్‌నాయక్, మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉపేంద్ర, పీహెచ్‌ఎన్ అనంతలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, సీసీలు ఐతరాజు చెన్నయ్య, సైదులు పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించవచ్చు

తుంగతుర్తి : పోషక పదార్థాలు తీసుకోవడం ద్వారా రక్త హీనతను నివారించవచ్చని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిజ్ఞ నిర్వహించి, ఐసీడీఎస్ కార్యకర్తలు తయారు చేసి తీసుకొచ్చిన పోషక పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, సీడీపీఓ శ్రీజ, ఏపీఎం నర్సయ్యగౌడ్, సూపర్‌వైజర్లు ప్రమీల, సీసీ ఇద్దయ్య, యాదగిరి, పీయరంజన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షం

పెన్‌పహాడ్ : దేశంలో బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం రంగయ్యగూడెం, ధర్మాపురం గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెలలో మండల స్థాయిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్‌ఎస్ ఆత్మీయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగేష్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, కర్ణాకర్ రెడ్డి, పాదిల నాగార్జున పాల్గొన్నారు.

మద్దిరాల : నేడు మండల కేంద్రంలో జరిగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. అనంతరం ముకుందాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు రూ.28వేలు, రూ.38వేలు, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రూ.38వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, తీగల వెంకన్న, రావుల వెంకన్న, సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డీఎల్పీఓ విచారణ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీఓ సాంబిరెడ్డి

మద్దిరాల : మండల పరిధిలోని జి.కొత్తపల్లిలో పల్లె ప్రకృతి వనం, వన నర్సరీ, ఇతర అభివృద్ధి పనుల నిధులకు సంబంధించి గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎల్పీఓ సాంబిరెడ్డి మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలరో సర్పంచ్ బొబ్బిలి నర్సమ్మ, పంచాయతీ కార్యదర్శి తేజశ్రీ పాల్గొన్నారు.

పైలాన్ పనుల పరిశీలన

సూర్యాపేట : పట్టణంలోని సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద చేపడుతున్న పైలాన్ ప్రాజెక్టు పనులను మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ బీకేడీ ప్రసాద్, డీఈ సత్యారావు, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

బార్ అసోసియేషన్ ఎన్నిక

తుంగతుర్తి : తుంగతుర్తి బార్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా పూల్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా రాజారాం, ట్రెజరర్‌గా సతీష్, లైబ్రరీ సెక్రటరీగా ప్రతాప్, సభ్యులుగా బాలకృష్ణ, నాగరాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కారింగుల వెంకటేశ్వర్లు, రణధీర్, చంద్రమౌళి, రవికుమార్ పాల్గొన్నారు.